విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 14 ఆగస్టు 2024 — 8 పేజీలు

హెరిటేజ్ డెయిరీ కోసం అమూల్ డెయిరీని మూసివేయకండి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లక్షలది లీటర్ల పాలు ప్రజల దగ్గర నుంచి సేకరిస్తున్న రాని, అందుకోసం సహకార సంఘం ఏర్పాటు చేసి విజయ పాల డైరీని చిత్తూరులో ఏర్పాటు చేసార న్నారు.చిత్తూరు విజయ పాల డైరీ కి అనుసంధానంగా పాల ఉత్పత్తి కేంద్రాలు ప్రతి గ్రామ, మండల స్థాయి వరకు ఉన్నాయన్నారు.విజయ డైరీ లాబాల్లో ఉంటే జిలలోని కొన్ని ప్రయివేట్ పాల డైరీ లకోసం విజయ డైరీని మూసి వేసారన్నారు.గత ప్రభుత్వం విజయ డైరీ, స్థలాలు, బిల్డింగ్, మిషనరీలను గుజరాత్ రాష్ట్రం లోని అమూల్ సహకార సంస్థ డైరికి ఇవ్వాలని ఇచ్చి అపచెప్పడం జరిగింది.ఆనాటి నుండి నేటి వరకు అమూ ల్ డైరీ రైతుల దగ్గర నుంచి సేకరిస్తున్న పాలకు లీటరుకి 37 రూపాయిల నుంచి 43 రూపాయిలు ఇస్తున్నారని, కానీ జిల్లాలోని ప్రయివేట్ డైరీ యాజమాన్యం వారు మాత్రం రైతుల దగ్గర నుంచి తీసుకునే పాల వెన్న శాతం ఎక్కువ వున్నా లీటరికి 27 నుంచి 33 రూపాయలు ఇచ్చి

2

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

విద్యార్థులు సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి :కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 09 నుండి 15 వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు .మంగళవారం చిత్తూరు పట్టణం లోని గాంధీ సర్కిల్ నుండి విద్యార్థులు, క్రీడాకారులతో ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 09 నుండి 15 వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీ చిత్తూరు గాంధీ సర్కిల్ నుండి దర్గా సర్కిల్, ఎం ఎస్ ఆర్ సర్కిల్ మీదుగా పిసిఆర్ కాలేజీ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం రెపరెప లాడాలని, విద్యార్థులలో దేశ సమగ్రత, సమైక్యతను కాపాడే లక్షణాలను, జాతీయవాదం పెంపొందించేలా, క్రీడాకారులను ప్రోత్సహించేలా కార్యక్రమ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 14న పాఠశాలలు, కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, 15న రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిచే చిత్తూరులో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, దీని సంబంధించి జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుం దన్నారు. ఈ ర్యాలీలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ ,జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు విద్యార్థిని విద్యార్థులలో స్పోర్ట్స్ మెన్ లు పాల్గొన్నారు.

ఇస్రో ప్రస్థానం స్ఫూర్తిదాయకం

- ఇస్రోఅపూర్వ ప్రయాణం వెనుక ఎందరో శాస్త్రవేత్తల శ్రమ దాగుంది
- గ్లోబల్ స్పేస్ ఎకానమీలోనూ భారత్ ముద్ర
- ఎన్డీయే ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలకు ప్రాధాన్యం
- ఇస్రోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుంది
- జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : సామాన్యుడు ఈ రోజు ఎంతో ఆనందంతో అనుభవిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాల ప్రతిఫలాల వెనుక ఎందరో శాస్త్రవేత్తల శ్రమ దాగుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన సంస్థ (షార్) నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'ఒక ఫార్ములా కనుక్కోవడానికి కాని, ఓ ప్రయోగం నిర్వహించేందుకుగానీ శాస్త్రవేత్తలు చేసే మేధో మధనం చాలా విలువైనది. దేశానికి ఏదో ఒకటి చేయాలనే తపన, ఏకాగ్రత, శ్రమ అమూల్యమైనవి. వారికి ఈ దేశం ఏమిచ్చినా రుణం తీర్చుకోలేదు. చిన్నచిన్న విషయాలకే తల్లడిల్లిపోయే నేటి తరం యువతరానికి శాస్త్రవేత్తలు స్ఫూర్తిప్రదా తలుగా మారి, దారి చూపాలన్నారు.

2

హర్ ఘర్ తిరంగాతో

యువతలో దేశభక్తి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ:

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్, హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియం నుంచి ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం వరకు టూరిజం, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తిరుపతి నగరపాలక కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, తిరుపతి ఎస్పీ సుబ్బ రాయుడు, అధికారులు పాల్గొన్నారు. తిరుపతి నగర పాలక కమిషనర్ మౌర్య మాట్లాడు తూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వాహ ణకు ముందు జాతీయ జెండాను కేవలం ప్రభుత్వ భవనాల పైన మాత్రమే ఎగురవేసే వారమని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్య ంలో ప్రధాన మంత్రి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగర వేస్తు న్నట్లు చెప్పారు. ర్యాలీలు, పోటీలు, మార థాన్ చేపట్టి ప్రజలలో దేశ భక్తి, ఐకమత్యం పెంపొందిం చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

2లో

... ర్యాగింగ్ ...
వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తుంది

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్

విశాలాంధ్ర -చిత్తూరు : ర్యాగింగ్ వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తుందని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. చిత్తూరు పట్టణములోని అపోలో మెడికల్ కాలేజీకాలేజీ విధ్యార్థులతో నిర్వహించిన యాంటి ర్యాగి ంగ్ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నిలబడండి, భవిష్యత్తు మెరుగ్గా ఉండడానికి కృషి చేయండి అని పిలుపునిచ్చారు.ఏ రకమైన ర్యాగింగ్ జరిగినా, వెంటనే పోలీసులకు ఫిర్యా దు చేయండి. మీ భద్రతా హక్కులు మీ చేతిలో ఉన్నా యని చెప్పారు. ర్యాగింగ్ అనేది విద్యాసంస్థలలో ఒక తీవ్రమైన సమస్యనీ విద్యార్థులు అనుభవించే హింస, నైతిక దారుణం, మానసిక క్షోభలను

2

అమూల్ డెయిరీని మూసివేయకండి

(మొదటి పేజీ తరువాయి) రైతులను మోసం చేస్తునరన్నారు.అమూల్ డైరీ వారు లీటర్ పాలు 68 రూపాయిలకి అమ్మగా, ప్రయివేట్ డైరీ వారు మాత్రం రైతుల నుంచి తక్కువ ధరకు కొని 72 రూపాయిలకు అమూతున్నారు.ఇది కేవలం జిల్లాలోని రాజకీయా వొత్తిడులు వల్ల నే లాభల్లో నడుస్తున్న అమూల్ డైరీని మునివేసేదానికి సిద్ధం అవుతున్నారన్నారు.అమూల్ డైరీ రోజు రైతుల దగ్గర నుంచి 24 లక్షల పై చీలుకు పాలను సేకరిస్తునరాని, అటువంటి డైరీ ని మూసి వేస్తె రైతులకి గిట్టుబాటు ధర లేక రైతు నష్టపోయిన వలసపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.. కావున అమూల్ డైరీ ని జిల్లా లో ఎద విధిగా కొనసాగించలనారురైతులు కి అధిక పాల ధర ఇస్తున్న డైరీలను తిరిగి కొనసాగించక పోతే రైతు సంఘం అద్వర్యం లో ప్రజా సంఘలను, రైతులను, రాజకీయా పార్టీ నాయకులును కలుపుకో రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీసుకొస్తామని రామా నాయుడు గారు ఒక ప్రకటనలో తెలియ చేసారు.

ఇస్రో ప్రస్థానం స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి) వారే నిజమైన దేశభక్తులు భారతదేశంలో ఉన్న ఎంతో విలువైన శాస్త్రవేత్తలు, నిపుణులు ఉన్నారని, వారే నిజమైన దేశభక్తులని పవన్ కల్యాణ్ అన్నారు. భారత్ ను బలమైన శక్తిగా నిలపడంలో ఎందరో కనిపించని హీరోల కష్టం దాగుంది. వారి విజ్ఞానం ఉపయోగించుకొని నిరంతరం ముందుకు సాగుతున్న వారికి మాత్రమే విజిల్స్, చప్పట్లు దక్కాలని అన్నారు. జ్ఞానాన్ని దేవుడిగా నమ్మే సంస్కృతి మనదని, పది మందికీ మంచి చేసే వారిని దేవుడిగా భావిస్తామని చెప్పారు. దేశం కోసం పనిచేసే ప్రతి శాస్త్రవేత్తకు భరత జాతి రుణ పడి ఉందని అన్నారు.అదే నా ఆకాంక్ష ఇస్రో ప్రయాణం స్ఫూర్తిదాయకమని, ఒకేసారి 104 ఉపగ్రహాలను పంపే స్థాయికి ఎదగడం ఓ గొప్ప రికార్డు అని కొనియాడారు. ఇస్రో ప్రపంచంలో అగ్రగామి అంతరిక్ష పరిశోధన సంస్థ కావాలని అబ్దుల్ కలాం కోరుకేనే వారని, అది ఇప్పుడు నెరవేరుతోందని పవన్ అన్నారు. ఇస్రో పని తీరు వల్ల ప్రపంచ దేశాలన్నీ మన వైపు చేసేలా చేసిందని చెప్పారు. ఈ దేశం అన్ని రంగాల్లో అగ్రగామి కావాలని, ప్రపంచానికే భారతదేశం దిక్సూచి కావాలని బలంగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. శ్రీహరికోట ప్రయోగ ద్వీపం పచ్చగా అడవిని తలపించిందని పవన్ అన్నారు. పచ్చటి తోరణాల్లా షార్ లో చెట్లు స్వాగతం పలుకున్న తీరు చూసి గొప్పగా ఉందని, బయో డైవర్సిటీ, అటవీశాఖ చేస్తున్న కృషి గొప్పగా ఉన్నాయని చెప్పారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ రాజీపడదు ఓ హాలివుడ్ సినిమాకు పెట్టిన ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో భారతదేశం మార్స్ మిషన్ మంగళ్ యాన్ పూర్తి చేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచంలో ఇంత తక్కువ ఖర్చుతో ప్రపంచంలో అంతరిక్ష పరిశోధనలు చేసిన దేశాలు లేవంటే మామూలు విషయం కాదన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ ఎక్కడ రాజీ పడకుండా ప్రయాణం చేస్తుందని, ఇస్రో ప్రయోగాలకు తగిన విధంగా కేంద్రం ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను పెంచుతోందని వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం 2022-23 బడ్జెట్‌లో రూ.13,700 కోట్లు కేటాయించిందని చెప్పారు. చంద్రయాన్ 2 ప్రయోగం విఫలమైనపుడు శాస్త్రవేత్తలకు ప్రధాని నరేంద్ర మోదీ ధైర్యం చెప్పడం గొప్ప విషయమని అన్నారు. గగన్ యాన్ ప్రాజెక్టుకు సహకారం ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గగన్ యాన్ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందిస్తుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇస్రో కేవలం ప్రయోగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు విజ్ఞాన ప్రదర్శనలు, పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. భావి తరాల భవిష్యత్తు దృష్ట్యా పిల్లలను ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. బుచ్చినాయుడు కండ్రిగ నుంచి షార్ వైపు వచ్చే 17 కిలోమీటర్ల రోడ్డు పనులు మరో 5 రోజుల్లో పనులు పూర్తి అవుతాయని చెప్పారు. ఇస్రోతో ఎంఓయూ కుదుర్చుకుంటాంఆంధ్రప్రదేశ్ యువతలో అపరిమితమైన జిజ్ఞాస ఉందని, దానిని సరైన రీతిలో ముందుకు తీసుకెళ్లే దారి లేక యువత ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారని పవన్ న్నారు. ఇస్రోతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో విజ్ఞాన విషయాలను పంచుకునేందుకు, విలువైన సూచనలు యువతకు అందించే నిమిత్తం ఓ ఎంఓయూ చేసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. యువతకు అంతరిక్ష పరిశోధనలపై ఉన్న ఆకాంక్షకు తగిన ఉపాధి మార్గం చూపేలా ఇస్రో అధికారులతో మాట్లాడతామని వెల్లడించారు. కార్యక్రమంలో సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం (షార్) డైరెక్టర్ రాజరాజన్, షార్ అసోయేట్ డైరెక్టర్ సయ్యద్ సమీద్, షార్ కంట్రోలర్ శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శంభు ప్రసాద్ పాల్గొన్నారు. నాకు చుక్కలు కనిపించాయి.. సొంత అనుభవాన్ని చెప్పిన పవన్‌తాను నెల్లూరులో చదువుకున్నానని, చిన్నప్పటి నుంచి శాస్త్రసాంకేతిక రంగాలు, అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ ఉండేదని పవన్ కళ్యాణ్ అన్నారు. పాఠశాలలో ఓ టీచర్ తనను స్కూలు సైన్స్ టీంలో వేసి ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగం మీద ఓ నమూనా తయారు చేసి తీసుకురమ్మన్నారని గుర్తు చేసుకున్నారు. నానా రకాల పాట్లు పడి అప్పుడున్న వనరులతో సాధారణ పేపర్ నమూనా తయారు చేయడానికే తనకు చుక్కలు కనిపించాయని పవన్ చెప్పారు. మరి అంతరిక్షంలోకి ప్రయోగించే, అక్కడ పని చేసే ఉపగ్రహాల తయారీకి, వాటి ప్రయోగానికి శాస్త్రవేత్తలు ఎంత కష్టపడతారో అనే ఆలోచన తనకు శాస్త్రవేత్తలపై అమితమైన గౌరవాన్ని పెంచిందన్నారు. శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగిస్తారని తెలుసుకొని ఎప్పుడైనా ఇక్కడకు రావాలని అనుకునేవాడినని చెప్పుకొచ్చారు.

యువతలో దేశభక్తి

(మొదటి పేజీ తరువాయి) ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉందన్నారు. ప్రతి ఒక్క యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో లక్ష్యాలను ఏర్పరుచుకుని ఉన్నత శిఖరాలు చేరుకో వాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు టూరిజం శాఖ అధికారి రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, పద్మావతి మహిళా వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమ, ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సి. అప్పారావు, ప్రొఫెసర్ రజనీ, విద్యార్థిని విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి) కలిగించే ప్రవర్త నని. ఈ కార్యక్రమాలు విద్యార్థుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తా అన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తు మీద కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని చెప్పారు .ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు మన దేశంలో ర్యాగింగ్ నిషేధం నిర్మూలన చట్టం, 1997 అనేది భారతదేశంలో విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించడం నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకున్న చట్టమని చెప్పారు. ఈ చట్టాల ప్రకారం, ర్యాగింగ్ చేసే విద్యార్థులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ విద్యాసంస్థ లోపల లేదా వెలుపల ర్యాగింగ్ నిషేధించబడింది, ర్యాగింగ్ వళ్ళ ఎవరి మరణానికి కారణమైన లేదా ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తికి జీవిత ఖైదు లేదా పదేళ్ల వరకు పొడిగించబడే జైలు శిక్ష యాభై వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతున్నారు.. ఈ చట్టాలు విద్యార్థులను ర్యాగింగ్ నుండి రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయనీ ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు విద్యార్థుల రక్షణకు ముఖ్యమైన సాధనంగా మారాయి అన్నారు ర్యాగింగ్ అనేది నేరమని తెలుసుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత ఈ క్రమంలో,విద్యార్థులు ర్యాగింగ్ యొక్క దుష్పరిణామాలను అర్థం చేసుకోవడం అత్యవసరం. ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ర్యాగింగ్ అనుభవించిన విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతారు, కొందరు విద్యార్థులు ఈ క్షోభను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడతారు. ర్యాగింగ్ అనేది ఒక మానవతా వ్యతిరేక చర్య అని తెలిపారు.విద్యార్థుల మధ్య సహకారంతోనే ర్యాగింగ్‌ను పూర్తిగా నిషేధించవచ్చు. సీనియర్ విద్యార్థులు తమ జూనియర్‌లను ప్రోత్సహించాలి వారికి సహాయపడాలి. ర్యాగింగ్‌కి బదులుగా, స్నేహపూర్వక సమూహాలుగా మారి, తార్కికంగా ఆలోచిస్తూ పరిష్కార మార్గాలను కనుగొనవలసిన అవసరం ఉందన్నారు. ర్యాగింగ్ వ్యతిరేక చట్టాల యొక్క అవసరం గురించి ప్రతి విద్యార్థి కూడా తెలుసుకోవాలన్నారు. ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు విద్యార్థుల భద్రతకు ప్రధాన ఆధారం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అపోలో కాలేజీ వైస్ చాన్సర్ డా.వినోద్ భట్, కాలేజీ డీన్ డా.ఆల్ఫ్రెడ్ అగస్తిన్, అపోలో కాలేజీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేష్ రెడ్డి, రిజిస్ట్రార్ పోతరాజు, ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, తాలూకా ఎస్.ఐ ఉమా మహేశ్వర రెడ్డి కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

కాలువలు ఆక్రమిస్తున్న కనిపించడం లేదా...

పట్టా భూముల్లో ఇసుక స్మగ్లింగ్ చేస్తున్న కనిపించదా...

పేరూరు చెరువుకు తెలుగు గంగ నీటిని తరలించాలి

- తిరుపతి రూరల్ మండల సర్వసభ్యసమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆగ్రహం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలో పలు పంచాయతీల్లో ఇటీవల ముమ్మరంగా జరుగుతున్న ప్రభుత్వ భూములు, కాలువలు, చెరువుల ఆక్రమణ, పట్టా భూముల్లో రౌడీ షీటర్ల సాయంతో ఇసుక స్మగ్లింగ్ సాగుతున్న వైనంపై రెవెన్యూ అధికారులపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీ ల్దార్‌తో సహా రెవెన్యూ సిబ్బంది కావాలనే మొద్దునిద్ర నటిస్తూ కబ్జారా యుళ్లు, అక్రమార్కులు, ఇసుక స్మగ్లర్లకు సాయం అందిస్తున్నారని విమర్శల వర్షం కురిపించారు. తిరుపతి రూరల్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేముల యశోద అధ్యక్షతన మంగళవారం రూరల్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసుల పనితీరుపై సర్వత్రా మండిపడ్డారు. పాడిపేట పంచాయతీలో పట్టా భూమిలో యధేచ్ఛగా రోజుకు వంద ట్రాక్టర్లతో వందలాది ట్రిప్పులు ఇసుకను స్మగ్లింగ్ చేస్తున్నారని సర్పంచ్ ధనమునిరెడ్డి ఆరోపించారు. పట్టా భూమి యాజమాని శంకర్‌రెడ్డి తన బిడ్డ ఆరోగ్యం బాగోలేకపోతే చూద్దామని అమెరికాకు వెళ్లాడని, ఆయన లేని సమయం చూసుకుని కొందరు రౌడీషీటర్ల సాయంతో బలవం తంగా ఇసుకను తరలిస్తున్నాట్లు చెప్పా రు. రెవెన్యూ, సెబ్, పోలీసు, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని, అధికా రులు ప్రోత్సా హంతోనే ఇసుక స్మగ్లింగ్ యధేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపించారు. పేరూరు పంచాయతీలో కాలువను ఆక్రమించి షెడ్డుల ను నిర్మిస్తున్నా రెవెన్యూ అధికారులు ఎందుకు అడ్డుకోలేదని సర్పంచ్ దామినేటి కేశవులు తహసీల్దార్‌ను ప్రశ్నించారు. పోలీసులు, ఆర్ఐ, వీఆర్వో వచ్చి అడ్డుకున్న తర్వాత కూడా నిర్మాణాలు కొనసాగతు న్నాయని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లతో కాలువలు, చెరువుల ఆక్రమ ణలను అడ్డుకోకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటామని, కాలువలో నిర్మిస్తున్న షెడ్డులను తొలగిస్తామని ఇన్‌చార్జ్ తహసీల్దార్ రేఖ హామీ ఇచ్చారు. పేరూరు చెరువుకు తెలుగు గంగ నీళ్లు....నాటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో గత ప్రభుత్వం తిరుపతి రూరల్ మండలానికి ఒక టీఎంసీ తెలుగు గంగ నీటిని విడుదల చేస్తూ జీవో జారీ చేసిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పంచాయ తీలకు గంగ చేరడం లేదని పేరూరు ఎంపీటీసీ మూలం చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. తెలుగు గంగ నీటిని పేరూరుకు తరలించేలా అధికారులు ప్రయత్నించాలని సూచిం చారు. దీని వల్ల మండలంలో 20 గ్రామాలతో పాటు తిరుపతి పట్టణానికి కూడా తాగునీటి సమస్య ఉండదన్నారు. ఉమ్మడి శెట్టిపల్లి వాసు లకు దూరప్రాంతాల్లో కాకుండ స్థానికంగానే ఇంటి పట్టాలు ఇప్పించాలని మంగళం, సప్తగిరికాలనీ ఎంపీటీసీలు లక్ష్మి, లక్ష్మయ్యలు కోరారు. అనాధికార వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలి...కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పులివర్తి నాని పేరు చెప్పి తాడు, బొంగరం లేని వ్యక్తులు కూడా పంచాయతీ కార్యాలయాల్లోకి వచ్చి తాము చెప్పిందే చేయాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలను పట్టించుకోవద్దని ఉద్యోగు లను బెదిరిస్తున్న షాడో పాలకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సాయినగర్ సర్పంచ్ డీవీ రమణ కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించాలని చూస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరి ంచారు. ఆర్టీసీ బస్సుల ట్రిప్పులను పెంచాలని కొందరు కోరితే....మగ కండక్టర్లు తక్కువగా ఉన్నారని, అందుకే రాత్రులు బస్సులను ఎక్కువగా తిప్పలేకపోతున్నామని డిపో మేనేజరు ప్రకటించడంపై సభ్యులు ఆశ్చర్యపోయారు. వీవీ నగర్, పద్మావతిపురం పంచాయతీలు వరద ముప్పులో ఉండటానికి ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే అని ఎంపీపీ వేముల యశోద, ఎంపీటీసీ శివశంకర్ ఆరోపించారు. వరద ముప్ప నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీపీ యశోద ఆదేశించారు. గతంలో పనిచేసినా బిల్లులు మంజూరు చేయకుండ వేధిస్తున్నా రని, ఎం - బుక్‌లు సైతం నమోదు చేయడం లేదని కొందరు సర్పం చ్‌లు ఆరోపించారు. ఈసమావేశంలో ఎంపీడీఓ రమేష్ బాబు, వైస్ ఎంపీపీ విడుదలమాధవరెడ్డి ,జెడ్పీటీసీరత్నమ్మ, అధికారులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ కు మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. శ్రీహరికోటలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని... తిరుగు ప్రయాణం కోసం రేణిగుంట విమానాశ్రయానికి పవన్ కల్యాణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ ఆయన్ను శ్రీకాళహస్తీశ్వరస్వామి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

త్రివర్ణ పతాకంతో ర్యాలీ

విశాలాంధ్ర - చిత్తూరు : రొంపిచర్ల మండల కేంద్రంలో ' హర్ ఘర్ తీరంగా 'కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండల కేంద్రంలో ఉద్యోగులు విద్యార్థులు ,డ్వాక్రా మహిళలు ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ,మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల సర్కిల్ వరకు జాతీయ జెండాను పట్టుకుని వచ్చి మానవహరంగా నిలబడ్డారు. భారత్ మాతాకీ జై అని నినాదాలు చేశారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జెండా ఎగరవేయాలని ఎంపీడీవో కొరారు.

ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఉచితస్కూలు బ్యాగ్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ . ఈ సందర్భంగా లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడి ఈడు పిల్లలు పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు నిబద్ధతతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను చేతపట్టుకుని వందేమాతరం అంటూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమే ఈరోజు మనం స్వాతంత్ర భారతదేశంలో ఉన్నామని భారతీయులందరూ ఒకటిగా జాతి మత కుల భేదాలు లేకుండా దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. భారత దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గా రామకృష్ణ, కృష్ణమ నాయుడు, పొన్న యుగంధర్, మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, దేవ సుందరం, వెంకటేష్, చిట్టిరెడ్డి, కోదండ రెడ్డి, జ్యోతియాదవ్, జీవరత్నం, సురేష్ రెడ్డి, జగదీశ్వర్ నాయుడు, మణివర్మ, శాంత్ కుమార్, కండిగ శంకర్, సంపత్ ఎంఈఓ లు ఆంజనేయులు శెట్టి, గుణశేఖర్ రెడ్డి, హెచ్‌ఎం హేమలత పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు బొజ్జలసుధీర్‌రెడ్డి కృషి

53 రోజుల పరిపాలనలో ఎన్నో కార్యక్రమాలు - అభివృద్ధి వైపు శ్రీకాళహస్తి నియోజకవర్గం

- టిడిపి నాయకులు లక్కమనేని మధుబాబు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 53 రోజుల పరిపాలనలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని టీడీపీ నాయకుడు లక్కమనేని మధు బాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 53 రోజుల పరిపాలనలో ఎన్నో విప్లవాత్మక సాహస పేత నిర్ణయాలు కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ముఖ్యంగా శాసనసభ్యుడుగా ఎన్నికైన రెండవ రోజే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రక్షాళన చేపట్టి ఆలయంలో ఐదేళ్లగా పలు స్థానాల్లో పాతుకుపోయిన పలువురు ఉద్యోగులను యటువంటి సిఫారసులకు తావు లేకుండా నిష్పాతికంగా వివిధ ప్రాంతాలకు మార్చారని ముఖ్యంగా ఆలయంలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాలకు ఫుల్‌స్టాఫ్ పడేలా చర్యలు చేపట్టారని ఇది ఎంతో అభినందనీయమన్నారు. అలాగే దళారులను అరికట్టి అక్రమా ర్కులపై కఠినంగా వ్యవహరించారని తద్వారా ముక్కంటి ఆదాయం గణనీయంగా పెరిగింది అన్నారు. ఇదే విధంగా ఆలయ పరిపాలనలో మార్పులు తీసుకువస్తున్నారని చెప్పారు. ఇక ఎమ్మెల్యే అయిన తర్వాత పలు సంక్షేమ వసతి గృహాలు పరిశీలించి వాటిని అభివృద్ధి చేస్తామని ప్రకటించారని ఇందులో భాగంగా వారికి కావాల్సిన కనీస సదుపాయాలను కల్పించారని ఈ సందర్భంగా కొనియాడారు. రెండు నెలల్లో పరిశీలించిన వసతి గృహాల్లో ఇచ్చిన హామీ మేరకు పలు కార్యక్రమాలను చేపట్టారని ఈ సందర్భంగా కొనియాడారు. ఐదేళ్లలో రాజీవ్‌నగర్‌లో జరిగిన దోపిడిని అరికటా రని అక్రమ కట్టడాలను కూల్చివేసి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకా పలువురు అక్రమ కట్టడాలున్నాయని వీటిని కూడా తొలగించా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అక్రమార్కులు రాజీవ్‌నగర్‌లో అడుగు పెట్టాలంటే వారి వెన్నులో భయంపుట్టేలా చేయాలన్నారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుద్ధ్యం గురించి గతంలో ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఎన్నికైన రెండు నెలల్లోనే ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి కాలువల్లో చెత్తాచెదారం, ఏళ్ల తరబడి నిల్వ ఉండిపోయిన మట్టిని తొలగించి కాలువలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా కన్నలి కాలువ గురించి గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి బాగుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. తద్వారా అన్నదాతకు ఎంతో మేలు చేశారని అన్నారు. అదేవిధంగా నియోజ కవర్గ అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర మంత్రులను కలిసి ముక్కంటి ఆలయ అభివృద్ధికి పురపాల సంఘ అభివృద్ధికి సహకరించాల్సిం దిగా కోరారని అదేవిధంగా మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో పట్టణానికి లక్షల నిధులు మంజూరు చేయించుకో వడం ఎంతో గొప్ప విషయ మన్నారు. అలాగే పట్టణంలో రౌడీయిజా నికి కఠినంగా వ్యవహరించడమే కాకుండా తప్పు చేస్తే తమ కార్యక ర్తలను కూడా చర్యలు తప్పవంటూ ఎంతో హుందాగా వ్యవహరి స్తున్న శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నీ పాలకులందరూ ఆదర్శంగా తీసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిద్దాం: ఆపస్

ఆపస్ ఆధ్వర్యంలో భరతమాత చిత్రపటాల వితరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో పుత్తూరు మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు భరతమాత చిత్రపటాలను అందించడం జరిగింది. విద్యార్థులందరూ చిన్నప్పటి నుంచే దేశభక్తి జాతీయ భావజాలంతో ఉన్నత పౌరులుగా ఎదగాలని దేశం కోసం,దేశ సౌభాగ్యం కోసం కీర్తించదగిన ఉన్నత వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని, నేడు భారతదేశము అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తోందని కామన్వెల్త్, ఒలంపిక్స్ రంగాల మొదలు సామాజిక రంగం, సైన్స్, అంతరిక్ష రంగాల్లోనూ అనేకమంది ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే శాస్త్రవేత్తలుగా, కలెక్టర్లుగా, గొప్ప ఇంజనీర్లుగా గొప్ప వైద్యులుగా అనేక రంగాలలో దేశం గర్వించదగ్గ స్థాయిలో ఎదిగారని నేడు విద్యార్థులందరినీ ఈ రంగాలపట్ల ఆసక్తి కలిగించి ఉన్నత స్థాయికి తీసుకొచ్చేలా ఉపాధ్యాయులందరూ కృషిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. భారత మాత చిత్ర పటాలను అందించడం పట్ల పాఠశాలల ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు ఆనందం తో నాయకులను అభినందించారు.. అదేవిధంగా సభ్యత్వ అభియాన్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, నాయకులు వివి సుబ్రమణ్యం, రమేష్, చెన్న కేశవులు, చక్రపాణి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటి సామాగ్రి దగ్ధం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెంలో ట్రంక్ రోడ్డు నందు సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఖలీల్ కు చెందిన అద్దెఇం టిలో మోపురు పల్లికి చెందిన శాంతి అనే మహిళ భర్త చనిపోవడంతో తన వృద్ధ తల్లితోపాటు ఒంటరిగా ఉంటూ.. సంగటి అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో టీవీ నుంచి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి, ఇంటి నుంచి పొగలు రావడంతో ఇరుగుపొరుగు వారు గుర్తించి శాంతికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న శాంతి స్థానికుల సాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో టీవీ కొన్ని వస్తువులతో పాటు గోడలు కాలిపోయాయి. సంగటి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న శాంతికి ప్రమాదంలో ఇంటి సామగ్రి కాలిపోయి ఆర్థికంగా నష్టపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ ద్రౌపది దేవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజుల వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పట్టు వస్త్రాలు సారెను సమర్పించారు. శ్రీ కామాక్షి సమేత సదాశివేశ్వరాలయం నందు కృష్ణుడు మందిరం నుంచి ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వారి దేవాలయం దగ్గరకు పట్టు వస్త్రాలు సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలో శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీల సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సీఐటీయూ అనుబంధ శ్రీకాళహస్తి పట్టణ ఆర్పీల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆర్పీల సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య వ్యవహరించారు. ఆర్పీల సంఘం పట్టణ అధ్యక్షురాలుగా పి.సరళాదేవి, కార్యదర్శిగా జీ.లక్ష్మి, ఉపాధ్యక్షులుగా ఏ.అమ్ములు, ఏ.సుభద్ర, సహాయ కార్యదర్శులుగా హబీ బా, లత, గౌరవా ధ్యక్షులుగా అంగేరి పుల్లయ్య, కోశాధికారిగా శ్రీవల్లి ఎన్నికయ్యారు. సభ్యులుగా హేమలత, పద్మావతి, మంజుల, ఉమామహేశ్వరి, అర్చన, సత్యవాణి, అనిత, వరలక్ష్మి, భారతి, మునిర త్నం, ఇందిరలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు సంయుక్తంగా మాట్లాడుతూ... పట్టణ పరిధిలో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు దశాబ్దాలుగా నిరంతరం పనిచేస్తున్న ఆర్పీలకు ఏ కష్టం వచ్చినా సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటు oదని... సమస్య పరిష్కారమయ్యేంతవరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

- మండల విద్యాశాఖాధికారులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్య విధానంలో అందిస్తున్న టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయ వేలు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిఆర్పిలు, అంగన్వాడి కార్యకర్తలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మధ్యలో చదువు మానివేసి చదువుకోవాలని ఆశ ఉన్న వారు వివిధ కారణాల వల్ల బడి ఈడు దాటిపోయిన వారు పదవ తరగతి,ఇంటర్మడేయట్ చదువుటకు ఓపెన్ స్కూల్ సువర్ణవకాశం కల్పిస్తున్నదన్నారు.14 సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతికి,పదవ తరగతి పాస్ అయిన వారు ఇంటర్మీడియట్ కు అర్హులని పేర్కొన్నారు. ఇంటర్మడేయట్ నందు యంపిసి,బైపీసి,సీఇసి, హెచ్ ఇసి,యంఇసి, యంబైపిసి గపులు వుంటాయని వారు వివరించారు.సెలవు దినాల్లో మాత్రమే పీసిపి తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు.అడ్మిషన్ పొందిన వారికి పాఠ్యపుస్తకాలు ఉచితంగా వారి ఇంటికే పంపించబడతాయని చెప్పారు.ఓపెన్ టెన్త్ ఇంటర్మీడియట్లో అడ్మిషన్లు కోసం ఏపీ ఆన్లైన్ కేంద్రాల ద్వారా లేదా గ్రామ వార్డు సచివాలయం ద్వారా ప్రవేశ దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు అంగన్వాడీ కార్యకర్తలు ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చంద్రప్పచే జాతీయ జెండాలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ రామ్ నగర్ కాలనీలో జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ... స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రజలు ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. అనంతరం తమ ఇంటిపై త్రివర్ణ పతాకం కట్టుకుని వార్డులో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను కట్టించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు..

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం సోమల లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా "కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మనదేశానికి ఎంతో మంది త్యాగ ధనుల పలితమే మనకు స్వాతంత్ర్యమ్ సిద్ధించిందని విద్యార్థులు కు తెలిపారు. అలాగే దేశభక్తి గీతాలు ,గేయాలు పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వీటి ఫలితాలు ను ఆగస్టు 15 వతేదీన ప్రకటించి గెలుచుకున్న వారికి బహుమతులు నుఅందజేస్తామని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పైన జాతీయ జెండా ను ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఎగురవేయలని తెలిపారు. అనంతరం ఎన్.ఎస్.ఎస్.కళాశాల ఆవరణలోఉన్న కలుపు మొక్కల ను విద్యార్థుల చే శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన నాయుడుపేట- పూతలపట్టు జాతీయ రహదారి సీ. మల్లవరం వద్ద సోమవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు. తిరుపతి రూరల్ మండలం మల్లగుంట అంబేద్కర్ కాలనీకి చెందిన తిరుమల (25) అనే యువకుడు తన వ్యక్తిగత పనుల నిమిత్తం చంద్రగిరికి బైక్ పై వస్తున్నాడు. సీ. మల్లవరం క్రాస్ వద్ద రోడ్డుపై నిలబెట్టి ఉన్న కంటైనర్ ను బైక్ ఢీకొనడంతో తిరుమలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి మైనార్టీ యువ నాయకులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణానికి చెందిన టిడిపి మైనార్టీ యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష మంగళవారం రోజున రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పుంగనూరులో ఉన్న రాజకీయ పరిస్థితులను ముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందని సయ్యద్ సుహేల్ భాష పేర్కొన్నారు. కార్యకర్తలపై వున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరడం జరిగిందన్నారు. అంతేగాక మైనార్టీల సంక్షేమం కోసంప్రభుత్వం ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సద్దాం హుస్సేన్ నదీమ్ తాజుద్దీన్ వినయ్ తదితరులు ఉన్నారు.

పవన్ కళ్యాణ్‌ని కలిసిన డాక్టర్ పి.సి.రాయులు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీహరికోట- షార్ పర్యటనలో బాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి విమానాశయంకు చేరుకొన్న సందర్భంగా డాక్టర్ పి.సి.రాయులు - దిశా" (గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీజ్,ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, (రాజ్యబాషా మరియు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలలో సభ్యులు డా.పిసిరాయులు స్వాగతించి, సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా పలువుర ప్రముఖులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర -గూడూరు : గూడూరు పట్టణంలోనిప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాలాజీ నగర్ ప్రగతి ఆఫీస్ నందు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా మనపాటి చంటి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మనపాటి శ్రీనివాసులు వ్యవహరించారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మనపాటి శ్రీనివాసులు, సెక్రెటరీ జి చంద్రశేఖర్ ,కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రావు, ప్రభాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయండి

విశాలాంధ్ర- సత్యవేడు: తన భర్తపై హత్య ప్రయత్నం చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని పట్టణానికి చెందిన అక్బర్ భాష భార్య ఆయేషా విన్నవించారు. మంగళవారం ఆయేషా పలువురు ముస్లిం సోదరులతో కలిసి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ మురళిని కలిసి దాడి సంఘటనను వివరించారు.ఈ సందర్భంగా బాధ్యతరాలు ఆయేషా వివరాల మేరకు పట్టణంలో స్థానిక శ్రీకాళహస్తి బస్టాండ్ సమీపంలో తన భర్త అక్బర్ పంక్చర్ షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో గత నెల 28వ తేదీన పక్కషాపుకు చెందిన బైక్ మెకానిక్ సురేష్కు తన భర్తకు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుందని తెలిపారు.ఈ క్రమంలో బైక్ మెకానిక్ సురేష్ కిటికీకి అమర్చే అద్దం ముక్కతో తన భర్తను కడుపులో పొడిచి తీవ్ర గాయాల పాలు చేశాడన్నారు. అనంతరం చెన్నైలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం ప్రస్తుతం తన భర్త కోల్కుంటు న్నట్లు ఆమె తెలిపారు. తన భర్త పై బైక్ మెకానిక్ సురేష్ ఉద్దేశపూర్వకంగా హత్యా ప్రయత్నానికి పాల్పడ్డాడని దీనిపై ఆరోజునే పోలీస్ స్టేషన్లో ఎస్సైకు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో కేసు కూడా నమోదు అయింది అన్నారు. అయితే నిందితుడిని ఇంతవరకు అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు.సురేష్ను వెంటనే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని సిఐను కోరారు.తప్పకుండా న్యాయం చేస్తామని సిఐ మురళి వారికి హామీ ఇచ్చారు.దీంతో వారు వెనుదిరిగారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ తనదైన సేవా ముద్ర

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని వసంతాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ రజినీకాంత్ తమ పంచాయతీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారు వివరాల్లోకి వెళితే వసంతాపురం మేజర్ పంచాయతీ మండల హెడ్ క్వార్టర్ లో గల పంచాయతీ ఈ పంచాయతీలో గత స్థానిక సంస్థల ఎన్నికలలో వసంతపురం గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్ఎస్ రజినీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అప్పటినుండి పంచాయతీ అభివృద్ధి దిశగా తన వంతు కృషి చేస్తున్నారు పంచాయతీలో సచివాలయ నిర్మాణం ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇళ్లకు సంబంధించి ఇంటి నిర్మాణాలు వేగవంతంగా చేపించడం, త్రాగునీటి సమస్యలను, స్మశానవాటికల ఏర్పాటు సీసీ రోడ్ల నిర్మాణం గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్య వచ్చిన అన్ని తానై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు కూడగట్టుకున్నారు, సర్పంచ్ గా ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందిస్తున్న వ్యక్తికి సంబంధించిన గాధ ఇది.

మాతృ భూమిని ప్రేమిద్దాం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి ఒక్కరూ మాతృభూమిని ప్రేమించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు పట్టణంలోని బజారువీధి, తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధిలో జాతీయ జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' ప్రదర్శన శ్రీకాళహస్తి ప్రజలకు కలకాలం గుర్తుండి పోవాలన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సూచనల మేరకు ఈ కార్యక్రమం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగుర వేయాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండాను ప్రదర్శించాలన్నారు. దానితో సెల్ఫీ దిగి ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేయాలన్నారు. తద్వారా జాతీయ భావం ఏర్పడుతుందన్నారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఎస్వీ రమణ, టీడీపీ నేతలు రంగినేని చెంచయ్య నాయుడు, కంఠా రమేష్, కామేష్ యాదవ్, విజయకుమార్ నాయుడు, లక్ష్మమనేని మధు, వి. రవీంద్రబాబు, నాగమల్లి దుర్గ ప్రసాద్, షాన్ భాషా, జనసేన విజయకుమార్, కుప్ప ప్రసాద్, లింగాబత్తిన గోపాల్, యతీష్, కండ్రిగ ఉమ, కొండేటి గోపాల్, ఉమాసింగ్, ప్రజ్ఞశ్రీ, జీవీ అమర్నాథ్, గరికపాటి రమేష్ బాబు, కునాటి నాగరాజు, పుల్లయ్య నాయుడు, వేదం కృష్ణయ్య, బాలాజీ, పుణ్యం ఢిల్లీ కుమార్, మద్దు వాసు యాదవ్, మునిరాజా, మోదుగుల నాగరాజు, ధర్మయ్య యాదవ్, కోనేటి అయ్యప్ప, పోలి సత్య, యుగంధర్, చొక్కనీ రచంద్ర, మెండు బాల గురవయ్య, గోపి, గునకల వెంకట సుబ్బయ్య, చెందు రాయలు, తానికొండ్ల భరత్, సజ్జల హరీష్, ఆర్. హరీష్ రెడ్డి, సూర బిందు, కుమార్, పుచ్చకాయలు రమేష్, సాయి, దొర బాబు, తిరువీధుల రాజా, వెంకట్రాయులు, నాని, అబ్దుల్లా, ప్రదీప్, నరేష్, విజయ్, చైతన్య, జిత్తు, మురళీ, కోలా మురళీ, చెంచురెడ్డి, సిద్ధు, అంకయ్య, ఢిల్లీ, రవి, వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఘనంగా స్వాగతం పలికారు. శ్రీహరికోటలో ఓ కార్యక్రమానికి హాజరు కావడానికి కొణిదెల పవన్ కళ్యాణ్ రేణిగుంట విమానాశ్రయానికి వచ్చారు. ఈ సందర్భంగా వినుత కోటా ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ను ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించడంతో పాటు స్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు.

ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీనివాసులుకి ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీశ్రీశ్రీ ద్రౌపదిదేవి సమేత ధర్మరాజుల స్వామి వారి 154వ బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులికి ఆలయ సభ్యులు ఆహ్వానించారు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపానాయుడుపేట శ్రీశ్రీశ్రీ ద్రౌపదిదేవి సమేత ధర్మరాజుల స్వామి వారి 154వ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకి ద్రౌపదిదేవి సమేత ధర్మరాజుల స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు రోశయ్య అర్జున్ బాబు, తంబ సుబ్రహ్మణ్యం, గణేష్ మొదలియార్, పెద్ద సుబ్రహ్మణ్యం, గ్రామ ప్రజలు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి, బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

దేశ భక్తిని పెంపొందించుకుందాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు మంగళవారం ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ... హర్ ఘర్ తిరంగా ఒక ప్రధానమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతదేశంలో ప్రతి ఇంటి మీద జాతీయ పతాకాన్ని ఎగరవేసేందుకు ప్రేరేపించడానికి ఉద్దేశించబడిందన్నారు. ఈ కార్యక్రమం 2022లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా ప్రారంభించబడిందన్నారు. ' ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, బాపనయ్య, నాగయ్య, వర్మ,రుద్రమదేవి, సునీత, రోహిణి, సుహాసిని, గిరిజమ్మ, సాయి, వెంకటేశం, రమేష్, సంక్రాంతి రాజేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ప్రోత్సహించిన పాఠశాలలకు అవార్డులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఈనెల 29 ఘనంగా నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 2023-2024వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను తయారు చేసిన పాఠశాలలను ప్రోత్సాహిస్తూ అవార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 5 పాఠశాలలకు జిల్లా స్థాయిలో క్రీడా ప్రతిభా అవార్డ్స్ 2024 అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యముల పాఠశాలలు 2023-2024వ సంవత్సరంలో క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల సర్టిఫికెట్‌ను వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించి, 16వ తేదీలోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

మధ్యాహ్న భోజన నాణ్యత పెంచండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చుట్టు గురవయ్య కోరారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకంపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఫలితంగా విద్యార్థులు ఇళ్ల నుంచి తెచ్చుకుని భోజనం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్న ఏజెన్సీలు, కాంట్రాక్టర్లతో కొందరు ప్రధానోపాధ్యాయులు కుమ్మక్కు కావడంతో మెనూ, భోజన నాణ్యత అటకెక్కుతోందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన పథకంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, శశి, సాయి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

కేవైసీకి రైతులు సహకరించాలి: సునీల్ దత్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో సభ్యత్వం కలిగిన రైతులు సహకార సంఘాల ఎన్నికలలో తమ ఓటు హక్కును కొనసాగించుకోవడానికి కేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలని సహకార సంఘం ఇంచార్జ్ సునీల్ దత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఈఓ కన్నయ్య మాట్లాడుతూ సహకార సంఘం లో సభ్యత్వం, ఓటు హక్కు కలిగిన రైతులు తమ ఆధార్ ,పట్టాదారు పాస్ పుస్తకం ,బ్యాంక్ పాస్ పుస్తకం నకలను అందించి ఈనెల 30లోగా కేవైసీ చేసుకోవాలని కోరారు కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే రానున్న సహకార సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుందని చెప్పారు

బంగారమ్మకు ప్రత్యేక పూజలు

కూరగాయలతో విశేష అలంకరణ

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటి నగరం గ్రామదేవత శ్రీ బంగారం కు మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాలైన కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి యార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట: శ్రీహరికోట షార్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొనుటకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానం లో రేణిగుంట విమానాశ్రయం కు చేరుకున్న ఆయనకు విమానాశ్రయం లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మరియు రేణిగుంట మండల తహసిల్దార్ సురేష్ బాబు పుష్ప గుచ్ఛలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన హెలికాప్టర్‌లో శ్రీహరికోట కు బయలు దేరి వెళ్ళారు.

భారీ జాతీయ జెండా తో ర్యాలీ

విశాలాంధ్ర -గూడూరు : దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానీయులు ప్రాణాలు అర్పించారని నేటి యువత వారిని స్మరించు కుంటూ వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయులు మన దేశ గొప్పతనాన్ని నిరంతరం తెలియజేయాలని గూడూరు రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు కోరారు. రాబోవు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి శ్రీ వివేకానంద కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో 75 అడుగుల జాతీయ జెండా ర్యాలీని ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీని రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ సీఐ గురులాల్ ,మల్లికార్జున్ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తరిగొండ వెంగమాంబ బృందావనంలో ఘనంగా పుష్పాంజలి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 207వ వర్ధంతిని పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో టీటీడీ అధికారులు మంగళ వారం ఘనంగా పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా వెంగమాంబ వంశీయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంగమాంబ వంశీయులు విశ్వమూర్తి, వెంగమాంబ ప్రాజెక్టు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:సిఐ

విశాలాంధ్ర- సత్యవేడు: గత కొంతకాలంగా చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలపై ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి చెప్పారు. నూతన సీఐగా మురళి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. అపరిచిత మహిళలు చేసే ఫోన్ కాల్స్ ట్రాప్లో పడొద్దు అన్నారు. దీంతోపాటు కొందరు అపరిచితుడు ఫోన్ చేసి ఆధార్,ఓటిపి నంబర్లను అడిగిన చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఒకవేళ ఓటిపి నంబర్ వెల్లడిస్తే వారి బ్యాంక్ ఖాతాలో ఉన్న సొమ్మంతా అపరిచిత వ్యక్తుల అకౌంట్లోకి బదిలీ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల సైబర్ క్రైమ్ కేసు నమోదైన అకౌంట్లో మాయమైన సొమ్ము తిరిగి రాపట్టడం అంత సులువు కాదన్నారు. కొన్ని కళాశాల,పాఠశాలల సాయంత్రం వేళల్లో ఆకతాయిల ఆగడాలను అణచివేయడానికి పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. అయితే పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం చేయడమే తమ తొలి ప్రాధాన్యతగా ఉంటుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

మారుమోగిన భారత మాతాకీ జై నినాదాం

విశాలాంధ్ర - కార్వేటినగరం: జై భారత్, భారత్ మాతాకీ జై నినాదంతో మంగళవారం కార్వేటినగరం వీధులు మారుమోగింది. ఏపీఎం విజయకుమార్, ఈవో పీఎస్ మణి ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి ఆలయం ఆర్చీ నుంచి పోలీస్ స్టేషన్ వరకు మహిళా సంఘం సభ్యులు త్రివర్ణ పతాకంతో పాటు స్వాతంత్ర్య సమర యోధుల ఫోటోలతో ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ దేశభక్తిని స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నేటి తరాలకు తెలపాలనే ఉద్దేశమే ఈ ర్యాలీ అన్నారు. స్వాతంత్రోద్యమంలో మేము సైతం అన్నట్లుగా ప్రతి ఇంటిపై త్రివర్ణ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భాగంగా ఎఖచీజీ మహిళలు, సీసీలు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాట్లను వెంటనే ఆపివేయాలి

117 జీవో రద్దు తర్వాతనే సర్దుబాటు జరపాలి -అసంబద్ధ నిర్ణయాలతో ముందుకెళ్తే ఉద్యమించక తప్పదు
అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని నేరుగా విద్యాశాఖ మంత్రులతో ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి : అసంబద్ధంగా జరుగుతున్న ఉపాధ్యాయ సర్దుబాటు ను పూర్తిగా పోర్టో ఉమ్మడి చిత్తూరు జిల్లా శాఖ వ్యతిరేకిస్తోందని జిల్లా చైర్మన్ దొడ్డ ఉమామహేశ్వర్, సెక్రటరీ జనరల్ పిల్ల పాలెం మునిరత్నం, ముఖ్య సలహాదారులు రవీంద్రారెడ్డి, ఆర్థిక కార్యదర్శి వి. మురళీమోహన్ రెడ్డి, జిల్లా కో చైర్మన్ లు సి.భారతి, ఓ.రామ్మూర్తి,కె.వాసుదేవయ్య,కె.రవి,ప్.రమేష్,కె.ఆంజనేయులు,జిల్లా సంయుక్త కార్యదర్శులు సిబ్బాల కిరణ్ కుమార్,ఎం. సిరాజ్ అహ్మద్,సి. ఈశ్వరయ్య , వి. సురేష్ ,యన్.నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం చేస్తున్న ఉపాధ్యాయ సర్దుబాట్ల కు శాస్త్రీయత లేదని తెలిపారు. అసంబద్ధ ఉపాధ్యాయ సర్దుబాట్లను వెంటనే ఆపేయాలన్నారు. 117 జీవో రద్దు తర్వాతనే సర్దుబాటు జరపాలని కోరారు. అసంబద్ధ నిర్ణయాలతో ముందుకెళ్తే ఉద్యమించక తప్పదన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని నేరుగా విద్యాశాఖ మంత్రులతో ఏర్పాటు చేయాలని కోరారు .15,000 మంది పైన ఉపాధ్యాయులను సర్ ప్లస్‌గా చూపించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇది పూర్తిగా అశాస్త్రీయమైనదని పేర్కొన్నారు. అధికారులు కేవలం కొన్ని సంఘాల ను మాత్రమే పిలిచి వాళ్ళ యొక్క అభిప్రాయాలు తెలుసుకోవటం జరిగింది. అధికారుల అలసత్వమా లేక సంఘాల యొక్క ప్రాతినిధ్య లోపమో తెలియదు కానీ ఈరోజు ఆంధ్రప్రదేశ్లో వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయ విద్యా వ్యవస్థను గందరగోళానికి దారితీసిందన్నారు. ఇది పూర్తి అసంబద్ధం అని దాదాపు 15 వేలమంది ఉపాధ్యాయులను మిగులు గా తేల్చడం అంటే విద్యా వ్యవస్థలో ఉన్న డొల్లతనాన్ని బయటకు తీస్తుందన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఆ సమావేశం అనంతరం ఒక మెరుగైన నిర్ణయాన్ని తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో సెక్షన్ పరిమితి నాటిన తదుపరి ప్రతి తరగతిలో 35 మంది దాటితే అతను ఏర్పాటు చేయాలి ప్రధాన ఘనంగా అదనంగా మరొక సబ్జెక్టు టీచర్ ను కేటాయించాలి ఈ విధంగా ప్రతి 5 అదనపు సెక్షన్ కు ఆరుగురు సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలి. 3 నుండి 10 తరగతులు ఉన్న ఉన్నత పాఠశాలలలి ప్రతి ఉన్నత పాఠశాలలో కనీసం ఏడుగురు సబ్జెక్టు ఉపాధ్యాయులు ఒక పి.డి. గ్రేడ్ -2 హెచ్.ఎం. తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పడిన ఖాళీలను ఈ విద్యా సంవత్సరం విద్యా వాలంటీర్ల ను నియమించడం ద్వారా డీఎస్సీ ద్వారా వచ్చే ఉపాధ్యాయులు భర్తీ వరకు కొనసాగించాలి అని విజ్ఞప్తి చేశారు.

మార్కెట్‌లో అపరిశుభ్రతపై కమిషనర్ ఆగ్రహం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య వ్యాపారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగపు అధికారులతో కలసి మంగళవారం సాయంత్రం కమిషనర్ మార్కెట్‌ను పరిశీలించారు. మార్కెట్లో పలుచోట్ల మురుగు నీరు, చెత్తాచెదారం ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఇంజినీరింగ్, చెత్త తొలగించాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న డ్రింకింగ్ వాటర్ ఫ్రమ్ ట్యాప్ సర్వేను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న పంద్రాగస్టు ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని, శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయకుమార్ రెడ్డి, రాజు, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, ఆర్ఓ కేవిఎల్ వర్మ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి ఉన్నారు.

కైలాసనాధ కొనకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

ఎమ్మెల్యేలు కోనేటి ఆదిమూలం, గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలం అరణ్య కండ్రిగ పంచాయతీ కైలాసనాథ కొనకు ఆర్టీసీ బస్సును సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ లు ప్రారంభించారు. పుత్తూరు నుంచి కైలాసనాథ కోనకి గతంలో ఆర్టీసీ బస్సు ఉదయం సాయంత్రం వేళల్లో భక్తులు పర్యాటకలు స్థానిక ప్రజల సౌకర్యార్థం నడిపేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. మూడేళ్ల క్రితం కరోనా సమయంలో పుత్తూరు నుంచి కైలాసనాద్ కోన కి నడిచే ఆర్టీసీ బస్సును డిపో అధికారులు రద్దు చేశారు. భక్తులు పర్యాటకులు స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు పుత్తూరు డిపో మేనేజర్ ప్రశాంతికి తెలియజేయడంతో వెంటనే స్పందించి ఒక బస్సును ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్టీసీ బస్సు ప్రతిరోజు ఉదయం 5:40 గంటలకు పుత్తూరు డిపో నుంచి బయలుదేరి 645 నిమిషాలకి కైలాస్ కోన నుంచి తిరుగు ప్రయాణం అవుతుందని అలాగే సాయంత్రం మూడు 45 గంటలకు పుత్తూరు డిపో నుంచి బయలుదేరి 45 నిమిషాలకి కైలాస కోన నుంచి తిరుగు ప్రయాణం అవుతుందన్నారు. ఈ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని భక్తులు పర్యాటకులు స్థానిక ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగిరి సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్టీసీ డిపో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి మునిగిన ఎగ్జిబిషన్

తిండి కోసం ఎదురుచూస్తున్న వలస కార్మికులు

విశాలాంధ్ర - పుంగనూరు: కూటి కోసం కోటి తిప్పలు అన్నట్లుగా రాష్ట్రం కాని రాష్ట్రం వచ్చిన మహారాష్ట్ర సోలాపూర్ గ్రామస్తులు పుంగనూరు నందు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకుని కార్మికులకు ప్రతి పూట తిండి పెట్టే విధంగా రావడంతో రాత్రి కురిసిన భారీ వర్షంతో పది రోజులుగా ఏర్పాటు చేసుకున్న ఎగ్జిబిషన్ మొత్తం నీటి మునగడంతో నిరాసులు కావడం జరిగింది తమ వద్ద పనిచేసే 45 మంది కార్మికులకు ఒక పూట కూడా తిండి లేక అలమటిస్తున్నామని దాతలు ఎవరైనా ముందుకొచ్చి మమ్ములను ఆదుకొని సహాయం చేయాలని ఎగ్జిబిషన్ బాధితులు మీడియాతో మొర పెట్టుకోవడం జరిగింది పట్టణంలో ఉన్న మహనీయులు గొప్పవారు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని చేతులు పెట్టి వేడుకుంటున్నామని వారు కోరడం జరిగింది వర్షం కురవడం వల్ల దాదాపు లక్షల్లో మాకు నష్టం రావడం జరిగిందని దీనివల్ల చాలా ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున వలస కార్మికులుగా గుర్తించి రాష్ట్ర పెద్దలు జిల్లా పాలన అధికారి సహాయం అందించాలని కోరుతున్నామన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి:సిపిఐ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ కి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అయ్యా రేణిగుంట మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు భూకబ్జాదారుల కబంధహస్తాలలో ఇరుక్కునే ఉన్నాయి మీరు స్పందించి భూ కబ్జాదారులపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు నమోదు చేయాలని జగనన్న లేఅవుట్ పాగాలి లో ఇళ్ల స్థలాలు ఇచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు మండలంలో ఉన్నటువంటి పేదలకు ఇళ్ల స్థలాలు చూపించలేదు ఈ సమస్యల పైన మీరు స్పందించి మండలంలో ఉన్నటువంటి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీకాళహస్తి నియోజకవర్గ సిపిఐ పార్టీ కార్యదర్శి జనామాలు గురవయ్య మరియూ సిపిఐ జిల్లా సమితి సభ్యులు. వైయస్ మణి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.తులసి రాజన్ .రేణిగుంట మండల పార్టీ కార్యదర్శి బోడి రెడ్డి.మోహన్ రెడ్డి. మరియు వి. కార్తీక్. మురళి. ఖాదరవల్లి. సెల్వ .భాను. తరుణ్. మౌలాలి.మరియు ఏఐటీయూసీ నియోజకవర్గ ఆఫీస్ బ్యారర్. సూరి. తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్ :డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో బనిగి సాహెబ్ పేటలో ఈనెల 10 వ తేదీన హత్య జరిగింది. ఈ కేసులో నిందితులను ఒకటవ పట్టణ పోలీస్ లు అరెస్ట్ చేశారు. గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ కార్యాలయంలో గూడూరు డీఎస్పీ వి.వి. రమణ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేటకు చెందిన అల్లా బక్షు కు మసీదు ప్రాంతానికి చెందిన సోనియాతో వివాహమైందన్నారు. గత కొంతకాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయన్నారు. బనిగిసాహెబ్ పేటలో సోనియా ఒంటరిగా నివాసం ఉంటోంది. సోనియా ఆమె సోదరులు జకీర్ ,షకీర్ లు సోదరితో మాట్లాడేందుకు వెళ్లగా అదే సమయంలో అల్లా భక్షు అతని తల్లిదండ్రులు రోకలి బండతో సోనియా ఆమె సోదరులపై దాడి చేశారన్నారు. దీంతో తీవ్ర గాయాలైన జకీర్ ను గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు.అనంతరం కేసు నమోదు చేశామన్నారు.ఈ హత్య కేసులో నిందితులైన అల్లాబాక్షు, చాన్ బాషా, షర్మిల లను గూడూరు మండల పరిధిలోని తిప్పావరపాడు జంక్షన్ వద్ద అరెస్ట్ చేశామన్నారు.అనంతరం ఈ కేసును త్వరిత గతిన ఛేదించిన పట్టణ సి.ఐ శేఖర్ బాబు, ఎస్.ఐ శ్రీహరి బాబు, సిబ్బందిని అభినందించారు.

విద్యార్థులచే అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పుంగనూరు: 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఏర్పాటు చేయాలని కోరుతూ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధినేత అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త ఇండ్లు లో గల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులచే కొత్త ఇండ్ల నుండి ముడుప్ప సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత ఆయూబ్ ఖాన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ పిలుపుమేరకు విద్యార్థుల్లో దేశ స్వతంత్ర ఔనత్యాన్ని పెంపొందించడం కోసం స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ అవగాహన ర్యాలీ ద్వారా ప్రజలందరూ ఆగస్టు 15 రోజున అవగాహనతో ప్రతి ఇంటిపై జెండా ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - పాకాల : రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం ఉదయం పాకాల మండలంలో చోటుచేసుకుంది. పాకాల పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.కలకడ మండలం ,చెరువు ముందర పల్లి పంచాయతీ ,కదిరి చెరువుపల్లి గ్రామానికి చెందిన కట్టా నాగయ్య (65) తాపీ మేస్త్రిగా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఇతను మంగళవారం ఉదయం సుమారు 6:30 ప్రాంతంలో టీవీఎస్ ఎక్సెల్ సూపర్ వాహనంపై ధామల చెరువు నుండి పాకాల వైపు వస్తుండగా ఉప్పరపల్లి గ్రామపంచాయతీ గుమ్మడి వారి ఇండ్లు రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఎదురు గా ఢీ కొట్టింది. దీంతో కుడి కాలుకు తీవ్రగాయమై అక్కడే పడిపోయాడు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని వైద్యం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎస్సై మహేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సహకార సంఘంలో రైతులకు కేవైసి తప్పనిసరి

విశాలాంధ్ర-కార్వేటినగరం: సహకార సంఘంలో ఉన్న రైతులకు కేవైసీ తప్పనిసరిగా ఉండాలని సహకార సంఘం సీఈవో దుష్యంత్ తెలిపారు. మంగళవారం తమ కార్యాలయంలో రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో సీఈవో మాట్లాడుతూ సహకార సంఘంలో సభ్యత్వం కలిగిన రైతులు సహకార సంఘాల ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని పేర్కొన్నారు. కేవైసీ నమోదు కోసం ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ అందించి ఈ నెల 30 లోపు కేవైసీ చేసుకోవాలన్నారు. కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే సహకార సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదుకు ఆశక్తి కలిగిన రైతులు కూడా కేవైసీ చేసుకొని సహకార సంఘంలో సభ్యతం పొందాలని కోరారు.

అవయవ దానంతో మరో వ్యక్తికి పునర్జన్మ ఇవ్వచ్చు

అవయవ దాన దినోత్సవ ర్యాలీలో శ్రీవిద్య హైస్కూల్ కరస్పాండెంట్ నాగయ్య

విశాలాంధ్ర- సత్యవేడు:అవయవ దానం ద్వారా మరో వ్యక్తికి పునర్జన్మ ఇవ్వచ్చని సత్యవేడు శ్రీవిద్య కాన్సెప్ట్ హైస్కూల్ కరస్పాండెంట్ నాగయ్య అన్నారు.ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం శ్రీవిద్య హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధా ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీవిద్య హైస్కూల్ కరస్పాండెంట్ నాగయ్య మాట్లాడుతూ ఒక అవయవ దాత ఏడుగురు ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ముఖ్యంగా గుండె,కాలేయం,మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు విఫలమైనప్పుడు అవయల మార్పిడి అవసరం ఉందన్నారు.అవయవ దానంలో సజీవ దానం,మరణాంతర దానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కుల మతాలకు అతీతంగా ఎవరైనా సరే అవయవాలను దానం చేయవచ్చునన్నారు. ఇందులో భాగంగా నేత్రం,కణజాల దానం వంటివి మరణాంతరం దాతలు వారి కుటుంబ సభ్యుల అంగీకారం తప్పనిసరి అన్నారు.అయితే భారతదేశంలో అవయవాల దానం చాలా స్వల్ప శాతంలో ఉందని గుర్తు చేశారు.అవయవ దాన మార్పిడి ఒక వ్యక్తి జీవితాన్ని కాపాడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు అవయవ దానం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అంత మునుపు శ్రీవిద్యాహైస్కూల్ నుంచి ఉపాధ్యాయులు,విద్యార్థులతో ప్రారంభమైన ర్యాలీ పట్టణంలో నేతాజీ రోడ్డు,గాంధీ రోడ్డు వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో శ్రీవిద్య ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం కేవలం మరుగుదొడ్లు మాత్రమే కాదు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రం పంచాయతీ ప్రజలు పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టకపోతే సీజనల్ వ్యాధులతో పోరాడక తప్పదని పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ తెలిపారు. మండల కేంద్రంలో అరుంధతి వాడకు వెళ్లే మార్గాన్ని జెసిపి యంత్రంతో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులతో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఇప్పటికీ సురక్షితమైన పారిశుధ్య సేవలు వేగవంతంగా చేస్తున్నామన్నారు, పారిశుద్ధ్యానికి ప్రజల సహకరించాలని వెల్లడించారు, బజారు విధులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ పేపర్స్ చికెన్ వ్యాపారులు దుకాణాలు ఎదుట విచ్చలవిడిగా వేయకూడదన్నారు, దుకాణాలే దుర్గా డబ్బాలు ఏర్పాటు చేసుకొని చెత్త అందులో వేయాలని తెలిపారు, అందుబాటులో ఉన్న పారిశుధ్య కార్మికులు వాటిని సేకరించి డంపింగ్ యార్డ్ కి తరలిస్తారన్నారు, పారిశుధ్యం లోపిస్తే వ్యాధులు సంభవిస్తా యన్నారు, గ్రామీణ ప్రాంతాల్లోని అనేకమంది బహిరంగ మల విసర్జనకు అలవాటు పడి ఉన్నారన్నారు ముఖ్యంగా మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సంఖ్య అధికంగా ఉండడంతో పాఠశాల యాజమాన్యం వారు బాలికలకు బాలురులకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు,పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేని వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాల లో విద్యార్థులు బహిరంగ మూత్ర విసర్జనకు వస్తున్నారన్నారు ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్తామని చెప్పినారు. ప్రాథమిక పారిశుద్ధ్య సేవలు లేకుంటే, ప్రజలకు సరిపోని సామూహిక మరుగుదొడ్లను ఉపయోగించడం లేదా.. బహిరంగ మలవిసర్జనకు ప్రజలు స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఉపసర్పంచ్ కేఎం రాజ, సామాజిక కార్యకర్త సురేష్ నాయుడు పాల్గొన్నారు.

వెంగమాంబ రచనలతో ఆధ్యాత్మిక చైతన్యం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: శ్రీవారిపై అచంచలమైన భక్తి విశ్వాసాలు ప్రదర్శించిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ తన రచనలతో స్వామివారి వైభవాన్ని వ్యాప్తి చేశారని శతావధాని ఆముదాల మురళి అన్నారు. తిరుపతిలోని శ్వేత భవనంలో మాతృ శ్రీ తరిగొండ వెంగమాంబ 207వ వర్ధంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరిగొండ వెంగమాంబ సాహిత్యంపై సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఆముదాల మురళి ఉపన్యసిస్తూ.. తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ద్వారా టీటీడీ వెంగమాంబ రచనలు వెలుగులోకి తీసుకొని వస్తున్నట్లు చెప్పారు. శ్వేత ఇంచార్జ్ సంచాలకులు రాజగోపాల్ మాట్లాడుతూ, తరిగొండ వెంగమాంబ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. నైతిక విలువలు పాటిస్తూ, ధార్మిక జీవనం గడపాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. అనంతరం కేరళ చిత్రకారిణి కృష్ణప్రియ చిత్రించిన తరిగొండ వెంగమాంబ చిత్రపటాన్ని రాజగోపాల్ ఆవిష్కరించి, చిత్రకారిణిని సన్మానించారు. ప్రముఖ పరిశోధకులు కేశవులు మాట్లాడుతూ, తరిగొండ వెంగమాంబ జీవితాన్ని, రచనను సమగ్రంగా పరిచయం చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థ అధ్యాపకులు రాజశేఖర్, విద్యార్థులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ద్వారా రూ.9.77కోట్లు పనులు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: గంగాధర్ మండలంలో ఉపాధి పథకం ద్వారా వివిధ పనులు రూ.9.77కోట్లుతో జరిగిందని అసిస్టెంట్ పీడీ ఉమావాణి అన్నారు. 17వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభ గంగాధర నెల్లూరు ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా 2023 –24 ఆర్థిక సంవత్సరం కు గాను ఉపాధి హామీ పథకం ద్వారా 6 కోట్ల 56 లక్షల 49వేల 256 రూపాయలు పనులు జరిగాయని, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మూడు కోట్ల 15 లక్షల 73 వేల 677 రూపాయల పనులు జరిగాయని, గృహ నిర్మాణ శాఖ ద్వారా 2 లక్షల 36,వేల 646 రూపాయలు, పశు వైద్య విభాగ శాఖ ఆధ్వర్యంలో 2 లక్షల 52 వేల 668 రూపాయలు ప్రభుత్వం ద్వారా పనులు జరిగాయని తెలిపారు. ఈ తనిఖీలో ఉపాధి హామీ పథకంలో రికవరీ కింద రూ. 4,900, పెనాల్టీ కింద వెయ్యి రూపాయలు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ హరిబాబు, జిల్లా విజిలెన్స్ అధికారిణి గంగాభవాని, పెన్షన్స్ ఏసి రవి, మండల ఏపీఓ శ్రీనివాసులు మండలంలోని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు, రైతులు , సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి,పూడి అప్పలాయగుంటకు బస్సులు నడపండి

:బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి పూడి అప్పలాయకుంటకు గతంలో మాదిరిగా బస్సులు నడపాలని బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట దిన దినాకి అభివృద్ధి చెందుతుందని,అక్కడికి రోజూ వందల సంఖ్యలో స్వామివారి దర్శనానికి భక్తులు వస్తుంటారని చెప్పారు.ముఖ్యంగా ప్రతి శనివారం కొన్ని వేలమంది స్వామివారి దర్శనానికి వస్తుంటారని తెలిపారు. అయితే భక్తులకు అవసరమైన బస్సు సౌకర్యం మాత్రం ఏర్పాటు ఆర్టీసీ చేయలేదని హరినాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు.తిరుపతి నుండి రామచంద్రాపురం మీదుగా వయా అప్పలాయగుంట పుత్తూరు వరకు గతంలో నాలుగు ఆర్టీసీ బస్సులు నడిపే వారని,అయితే గత కొంతకాలంగా బస్సులను పూర్తిగా రద్దు చేశారన్నారు. అలాగే ఈ మండలాల నుంచి అనేక మంది విద్యార్థులు పుత్తూరులోని కాలేజీలకు వెళ్లుతూ వున్నారని,వారు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు పండించిన పంటలను తిరుపతి, పుత్తూరు మార్కెట్ తీసుకెళ్లాలంటే వారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయని తెలియజేశారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి గతంలో మాదిరిగా బస్సులు నడపాలని కోరారు. పూర్వంలా బస్సులు నడపకుంటే రామచంద్రపురం మండలి కూడలిలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు.

శుభారం డిగ్రీ కళాశాలలో ముందస్తు స్వతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని సుభారాం డిగ్రీ కళాశాల నందు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ముందస్తుగా మంగళవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ ఘనంగా నిర్వహించారు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నషా ముక్తాభారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి అందులో భాగంగా మాదక ద్రవ్యాలు వాడకం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులంతా భారత దేశ అభివృద్ధి కొరకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై ఎంబియులో అవగాహన

విశాలాంధ్ర - చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో అవయవదానంపై అవగాహన కల్పించారు. అవయవదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంబియులో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మానవుని అవయవాలు మరణించిన తర్వాత కూడా కొన్ని గంటల పాటు సజీవంగా ఉంటాయని వాటిని ఇతరులకు ఉపయోగిస్తే మరొకతరం ప్రజలకు ఉపయోగపడతాయని యంబియు ఉపకులపతి నాగరాజ రామరావు విద్యార్థులనుద్దేశించి సందేశమిచ్చారు. ప్రజలలో అవయవాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ఉద్దేశమని నాగరాజ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, డీన్ డాక్టర్ జగదీశన్, పారామెడికల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. యంబియు కులపతి మోహన్ బాబు, ప్రొఛాన్సలర్ మంచు విష్ణు ఆదేశాల మేరకు ప్రజలలో అవగాహన కల్పించడం నిరంతరం నిర్వహిస్తామని యంబియు రిజిస్ట్రార్ డాక్టర్ సారథి తెలిపారు.

మంత్రిని కలిసిన ప్రజా ఆరోగ్య సదస్సు ప్రతినిధులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: విజయవాడలోని ఏపీఐఐసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, వైద్య విద్య మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను ప్రజా ఆరోగ్య సదస్సు ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ సునీత శ్రీగిరి, ప్రజా ఆరోగ్య సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, సదస్సు జాయింట్ సెక్రెటరీ వీర కిరణ్ మంత్రిని కలిసి తిరుపతిలో ఆగస్టు నెల 29, 30, 31 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ప్రజా ఆరోగ్య రాష్ట్ర సదస్సుకు రావాలని ఆహ్వానించారు. అనంతరం వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ బాబు, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నరసింహంను మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా ఆరోగ్య సదస్సుకు ఆహ్వానించారు.

నాయీబ్రాహ్మణులకు పాలకమండలిలో చోటు కల్పించాలి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్స్ ప్రకారం రాష్ట్రంలోని దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణులకు పాలకమండలి సభ్యులుగా చోటు కల్పించాలని టీటీడీ మహిళా క్షురకుల వ్యవస్థాపకులు రాధాదేవి డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆమె మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో నాయీబ్రాహ్మణులు సంగీత వాయిద్య కళాకారులుగా, కళ్యాణకట్ట క్షురకులుగా పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 5 లక్షల మంది నాయీబ్రాహ్మణులు భక్తి భావంతో, అదేవిధంగా దేవుని ఉత్సవాలలో నాదస్వర కచేరీలతో దేవునికి సేవ చేస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం నాయీబ్రాహ్మణులను గుర్తించి, పార్టీలకు సేవ చేసిన వారికి ప్రాముఖ్యత కల్పిస్తూ దేవాదాయ శాఖలలో పాలకమండలి సభ్యులుగా నియమించాలని ఆమె కోరారు.

ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అలిపిరి వద్దనున్న యూనియన్ బ్యాంక్ ఏటీఎం పక్కన ఏర్పాటు చేసిన విభజన భయాందోళన సంస్మరణ దినం ఫోటో ఎగ్జిబిషన్‌ను మంగళవారం యూనియన్ బ్యాంక్ తిరుపతి రీజనల్ హెడ్ రాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభజన భయాందోళన సంస్మరణ దినం పురస్కరించుకొని ఎగ్జిబిషన్ ప్రారంభించామని, మూడు రోజులు పాటు ఆగస్టు 13వ తేది నుంచి 15వ తేది వరకు ఎగ్జిబిషన్ తిలకించడానికి సందర్శకులు రావచ్చని తెలిపారు. మంగళవారం స్థానిక బ్యాంకు బ్రాంచ్ మేనేజర్లు, ప్రజలు, విద్యార్థులు సందర్శించారని తెలిపారు. కార్యక్రమంలో ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర- రేణిగుంట:రేణిగుంట లో గంగజాతర మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయంలో వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి అమ్మవారికి సాంప్రదాయ పద్ధతిలో తొలి హారతి ఇచ్చి జాతరను ప్రారంభించారు. ఉదయం నడివీధి గంగమ్మ త్రిశూలం వద్ద అమ్మవారికి ఎంతో ప్రీతివంతమైన రాగి అంబళ్లు వేపాకు తొరనాలు కట్టిన కొత్త పాత్రల్లో తీసుకు వెళ్లి సమర్పించారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్ధలతో ఆలయం ఆవరణలో పొంగళ్ళు పెట్టి దూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తజన సంద్రమైంది. విశేషాలంకరణలోని అమ్మవారి ఉత్సవమూర్తి భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. రేణిగుంట డిఎస్పి వెంకటాద్రి పర్యవేక్షణలో అర్బన్ సీఐ శరత్ చంద్ర ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

యుగేష్ యాదవ్ కుటుంబ సభ్యులను

పరామర్శించిన సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి నాయకులు కిరణ్ యాదవ్ కుమారుడు యుగేష్ యాదవ్ కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట వెంకట సుధీర్‌రెడ్డి పరామర్శించారు. తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, కేవీబి పురం మండలం, కోనూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ వర్యులు కిరణ్ యాదవ్ కుమారుడు యుగేష్ యాదవ్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. రోడ్డు ప్రమాదం గురించి తెలుసుకొని కోవనూరు గ్రామంలో వారి సొంత నివాసంలో యుగేష్ యాదవ్ కుటుంబాన్ని సుధీర్‌రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, కె.వి.బి పురం మండలం క్లస్టర్ ఫైవ్ ఇంచార్జ్ ఎం. మునిస్వామి యాదవ్, కె.వి.బి పురం మండలం పార్టీ అధ్యక్షులు బి.రామాంజులు నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు కె.గోపినాథ్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెంచయ్య నాయుడు, పవనవారి కండ్రిక సర్పంచ్ చెంచు ప్రకాష్ యాదవ్, గ్రామస్తులు కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సత్యవేడు నియోజకవర్గం నాయకులు, కె.వి.బి పురం మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రెవెన్యూ సమస్యలపై తక్షణమే స్పందిసాం:తహసీల్దార్

విశాలాంధ్ర-వెదురుకుప్పం:రెవెన్యూ సమస్యలు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఉంటే తమను సంప్రదిస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రమేష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో భూ సమస్యలు,అక్రమ ఆక్రమణలు,ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని సచివాలయ పరిధిలో ని సర్వేయర్, వీఆర్వో, వీఆర్ఏ లు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. సచివాలయ పరిధిలో రోజువారీ పనితీరు పరిశీలిస్తామని అన్నారు.నిర్లక్ష్యంగా వ్య వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.రెవెన్యూ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమని నేరులో కలవాలని తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జెండాపండుగ

విశాలాంధ్ర - గుడిపాల : దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు మండలంలోని బొమ్మసముద్రం నుండి మండల కేంద్రం వరకు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు దేవరాజన్ ధనంజయ నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రతి ఒకరు సమాయత్తం కావాలని హర్ఘర్ తిరంగా దేశంలో ప్రతి ఒక్కరు తమ ఇంటిపై గౌరవ భావంతో జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో నాయకులు మధు సాయి ప్రతాప్ సెల్వం పీటర్ స్టాలిన్ సతీష్ అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ :77వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 13న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వాతంత్ర్య ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలంటే విద్యార్థులందరూ సరైన అవగాహన పరులుగా తయారు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య పిలుపునిచ్చారు. కళాశాల ఎన్సిసి సమన్వయాధికారి డాక్టర్ శ్రీనివాసులు నేతృత్వంలో విద్యార్థులు అధ్యాపకులు పుత్తూరు పురవీధులలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - పాకాల : ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిస్సి స్కూల్ యాజమాన్యం మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 1857 సిపాయిల తిరుగుబాటు నుండి జరిగిన వివిధ స్వాతంత్ర సమర ఉద్యమ కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో 170 మంది విద్యార్థి నులు పాల్గొన్నారు. వీరిలో ఇంటర్ మొదటి సంవత్సరం సిఇసి గ్రూపుకు చెందిన డి దేవి, రజినిలకు ప్రథమ ,ద్వితీయ బహుమతులు రాగా ద్వితీయ సంవత్సరానికి చెందిన పురందేశ్వరి , భవ్య లు ప్రథమ ,ద్వితీయ బహుమతులను గెల్చుకున్నారు వీరందరికీ స్వాతంత్ర దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేయనున్నట్లు నిస్సి కళాశాల కరస్పాండెంట్ గణపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బేబీశ్వర్ రెడ్డి అధ్యాపకులు భరణి కుమార్ ,తులసి రామ్ రెడ్డి ,పుణ్యవతి రెడ్డి ,ప్రతాప్ ,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో జాతీయ సమైక్యత ర్యాలీ

విశాలాంధ్ర - పలమనేరు :పలమనేరు పరిరక్షణ సమితి మరియు ఏపీఎన్జీజిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున అనగా ఆగస్టు 15 తేదీ గురువారం ఉదయం 10 గంటలకు మిట్టపైన ఎన్జీవో హోం నుండి పట్టణ వీధులలో జాతీయ సమైక్యత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్ళై, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద బాబు, పిపిఎస్ కార్యదర్శి నరసింహులు, ఎన్జీవో కార్యదర్శి జయమ్మ, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పయని, ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షుడు రమణ తదితరులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలో ఉన్నటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉద్యోగ సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు, విశ్రాంత ఉద్యోగుల సంఘాలు, మహిళా సంఘాలు విద్యార్థుల సంఘాలు, ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, మీడియా ప్రజాప్రతినిధులు, దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు ఈ జాతీయ సమైక్యత ర్యాలీలో పాల్గొనాలన్నారు.

డిప్యూటీ సీఎం పవన్‌కు ఘన స్వాగతం, సాదర వీడ్కోలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి జిల్లా సుళ్లూరుపేట శ్రీహరికోట పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఘన స్వాగతం, సాదర వీడ్కోలు లభించింది. మంగళవారం ఉదయం 10.15 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న పవన్‌కు జేసీ శుభం బన్సల్, మునిసిపల్ కమిషనర్ తిరుపతి నారపు రెడ్డి మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆర్డీఓలు నిషాంత్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, ఎస్‌డీసీ ప్రోటోకాల్ చంద్రశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్‌లో శ్రీహరికోట బయల్దేరి వెళ్లారు. అక్కడ నేషనల్ స్పేస్ డే 2024 కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం 5.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి, అదనపు ఎస్పీ కుల శేఖర్, రేణిగుంట డీఎస్పీ వెంకటాద్రి, సెబ్ డీఎస్పీ గిరిధర్ సాదర వీడ్కోలు పలికారు.

చిత్తూరులో 500 అడుగుల జెండాతో ర్యాలీ

– ర్యాలీనీ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిం చారు.ర్యాలీనిఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. నగరంలోని సంతపేట నగరపాలక ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ కొంగారెడ్డి పల్లి కరుమారియమ్మ గుడి నుండి గాంధీ విగ్రహ కూడలి వరకు విద్యార్థులు చేపట్టిన 500 అడుగుల జాతీయ జెండా ప్రద ర్శన కొనసాగింది. ర్యాలీలో . అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఉమ్మడి పార్టీల నాయ కులు, కార్యకర్తలు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో అపరిశుభ్రతపై కమిషనర్ ఆగ్రహం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య వ్యాపారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, రెవెన్యూ, పారిశుద్ధ్య విభాగపు అధికా రులతో కలసి మంగళవారం సాయంత్రం కమిషనర్ మార్కెట్‌ను పరిశీలించారు. మార్కెట్లో పలు చోట్ల మురుగునీరు, చెత్తాచెదారం ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఇంజినీరింగ్, చెత్త తొలగించాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. నగ రంలో జరుగుతున్న డ్రింకింగ్ వాటర్ ఫ్రమ్ ట్యాప్ సర్వేను పరిశీలించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న పంద్రాగస్టు ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని, శానిటేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరిం టెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డీఈలు విజయకుమార్ రెడ్డి, రాజు, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి, ఆర్ఓ కేఎల్ వర్మ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి ఉన్నారు.

బొజ్జల సుధీర్ రెడ్డికి అయోధ్య బాలరాముని తీర్థ ప్రసాదాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తెదేపా నాయకులు గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నా వరం హరిబాబు మంగళవారం నాడు ఊరందూరు గ్రామంలోని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య బాలరామునికి బొజ్జల కుటుంబం మీద అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గారి తనయుడిగా గోపాల్ అన్న ముద్దుబిడ్డగా రాజకీయ వారసుడిగా తన యొక్క నియోజకవర్గ ప్రజల నుండి ఇప్పటికే మన్ననలు పొందారని తెలిపారు...ముందు ముందు కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తూ మంచి పరిపాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్గదర్శకాల మేరకు ఓటర్ జాబితా సంక్షిప్త సవరణ: జేసీ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఫోటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. మంగళవారం ఉదయం వెలగపుడి సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్ఎస్ఆర్ - 2025 పై, క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పై తదితర అంశాలపై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్ఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఆగస్టు 20 నుంచి బీఎల్ఓ లు ఇంటి ఇంటికీ వెళ్లి గృహ సందర్శన చేసి ఓటర్ల జాబితా పరిశీలించి వివరాలను ధృవీకరణ చేయాలని జిల్లా కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు. ఫొటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2025లో భాగంగా మార్గదర్శకాల మేరకు పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్తీకరణ / పునర్విభజన చేయాలని, ఎన్నికల జాబితా/ఎపిక్‌లో ఏదైనా లోపాలను తొలగించాలని, చిత్ర నాణ్యత మెరుగుపరచడం, పోలింగ్ స్టేషన్లు, సరిహద్దుల ఖరారు వంటి ప్రాథమిక సవరణ కార్యచరణలు చేపట్టాలని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు వెళ్లి విద్యార్థులకు ఫోటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. హెల్ప్ లైన్ యాప్ గురించి వివరించాలని తెలిపారు. అక్టోబర్ నెల 19 వ తేదీ నుంచి 28 అక్టోబర్ వరకు ఫార్మాట్ 1 నుంచి 8 వరకు డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ తయారీ చేయాలని, అలాగే ముసాయిదా ఓటరు జాబితా 29 అక్టోబర్ 2024 నాటికి ప్రచురించాల్సి ఉంటుందన్నారు. అలాగే క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ఏవైనా ఉంటే వాటిని 29 అక్టోబర్ 2024 నుంచి 28 నవంబర్ 2024 వరకు ఫైల్ చేయవచ్చునని తెలిపారు. షెడ్యూల్ మేరకు నిర్దేశించబడిన ఎస్ఎస్ఆర్ 2025 ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఆ మేరకు చర్యలు చేపడతామని సీఈఓకు జాయింట్ కలెక్టర్ వివరించారు. సమావేశంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ ఆఫీసును తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు సింగల్ విండో కార్యాలయాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ విండో సొసైటీల్లో రైతులు, రుణ గ్రహీత లో వివరాలు కంప్యూటర్ లో అప్ లోడ్ చేసి డిజీటలైజేషన్ వేగం పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి ఈ కేవైసీ, ఆధార్ , ఫోన్ నెంబర్, భూములు వివరాలు ఆయా మండలాల్లోని తహసీల్దార్ లు, ఎంపీడీవో లు, గ్రామ సచివాలయం అధికారులు ద్వారా వివరాలు సేకరించుకుని , కంప్యూటర్ లో నమోదు ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. గంగాధర నెల్లూరు మండల సొసైటీలో 7525 మంది రైతులకు గాను 1725 లకు చెందిన వివరాలను డిజటలైజేషన్ చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఇవో మనోహర్ గౌడ్, డీజీఎం వెంకటా చలపతి, ఆప్కాబ్ సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిసిసిబి బ్రాంచ్ బ్యాంక్ చీఫ్, తాసిల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తాసిల్దార్ తులసి రామ్, మేనేజర్ లు మహేష్, మేనేజర్లు రమేష్, విజయ, సొసైటీ సీఈవో విజయ్ కుమార్ రెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ మునుస్వామి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలకం

విశాలాంధ్ర - కార్వేటినగరం: గ్రామాల అభివృద్ధికి సర్పంచే కీలకమని రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ పరిశీలకు (ఆర్ఎస్ఎ) ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చెత్తసంపద భవనంలో సర్పంచ్లు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ పరిశీలకులు మాట్లాడు తూ పంచాయతీలోని ఎస్డబ్ల్యూ కేంద్రాలను సంపద కేంద్రాలు తీర్చిదిద్ది వచ్చే ఆదాయంతో పంచాయతిని అభివృద్ధి చేసుకోవా లన్నారు. పారిశుధ్యలో పం,, తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని చెప్పారు. అదే విధంగా వర్షాకాలన్నీ దృష్టిలో ఉంచుకుని మురుగు నీటి నిల్వలు లేకుండా పారిశుద్ధ్యాన్ని మెరుగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గ్రామాల్లో విషజ్వరాలు ప్రభల కుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసి మంచి నీటిని ప్రజలకు అందించాని తెలిపారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పీసీలో వ్యర్థాలతో తయారు చేసిన ఎరువులను పరిశీలించి రైతులకు చౌక ధరకు అందించి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వెచ్చించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ పీఎస్ మణి. మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ, సర్పంచ్లు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

19న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల ఆన్లైన్ కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను ఆగష్టు 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవాటికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగష్టు 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు ఆగష్టు 21 నుండి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను, అదేవిధంగా నవంబరు 9న శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న పుష్పయాగం సేవ టికెట్లను ఆగష్టు 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.ఆగష్టు 22న వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన నవంబరు నెల కోటాను ఆగష్టు 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగష్టు 23న అంగప్రదక్షిణం టోకెన్లు నవంబరు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆగష్టు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన నవంబరు నెల ఆన్ లైన్ కోటాను ఆగష్టు 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా నవంబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆగష్టు 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఆగష్టు 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల నవంబరు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఆగష్టు 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల తిరుమల, తిరుపతిలలో నవంబరు నెల గదుల కోటాను ఆగష్టు 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఆగష్టు 27న శ్రీవారి సేవ కోటా విడుదల ఆగష్టు 27న తిరుమల తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.